# కాఫీకోసం....

"బంగార్"

కాఫీ త్రాగబోతున్నాను...

అంతకుముందు ఎంతమందిని యాచించి వచ్చాడో ఏమో...ఒకతను...నాకు ఎదురుగావున్న కుర్చీమీద కూర్చొని...

'ఒక్కమనవి' అన్నాడు...

తలెత్తి చూచా...

స్టాండర్డ్‌క్లాత్ పంచె...అదే చొక్కా...ఒక వుత్తరియ్యం...కట్టుకున్నాడు...20 ఏళ్ళుంటయి.

'ఎందుకండీ' అని అడిగాను...

'మీరేమీ అనుకోకుండావుంటే...ఒక్కమనవి' అన్నాడు.

'సరే చెప్పండి' అన్నాను.

'ఏదైనా ఫలహారం...కాఫీ యిప్పించాలి' అని జాలిగా అడిగాడు.

'ఎవరైనా పెద్దవారిని వెళ్ళిఅడగండి' అన్నా నిర్మోహమాటంగా...

'మీరట్లా అంటే గాదు ...నాకు మిమ్మల్ని అడుగటానికే ప్రాణం చచ్చిపోయింది' అన్నాడు జాలిగా...

నాకు అతన్నిచూస్తే జాలివేశింది...

'మీదేవూరు అని' అడిగా...

'మాది చిలకలూరిపేట. అక్కడ ఫోర్తుఫారమ్‌దాకా చదివాను. మా అన్న అప్పటికే పోయాడు. నాకు చదువు సాగలేదు. అక్కడ మరీ పొట్టగడవక, యిక్కడెక్కడన్నా ఏదైనా డాక్టర్‌దగ్గర కాంపౌండర్‌గా వుందామని ... మద్యాహ్నం వచ్చాను. రెండురోజులనుంచి అన్నంలేదు. చేతిలో దమ్మిడీలేదు. ఇకను ఆకలికి తట్టుకోలేక...అభిమానం చంపుకుని, యిట్లా అడిగాను' అని తనగాధ చెప్పాడు'...

...ఇంతలో సప్లైర్ తయార్...

'అతనికి కావలసినవేమిటో యివ్వవోయ్'...అని హుకుం జారీచెయ్యడమే తరువాయిగా ప్లేటు తర్వాత ప్లేటు ఒక అరడజను ప్లేట్లు అవీ యివీ తిన్నాడు.

బిల్లు టేబిల్‌మీద పడేశాడు. సప్లైర్ 0-13-0 అని వేసుంది...

ఇవ్వాళ ఒక జీవి ఆకలిబాధచే చచ్చిపోతుంటే బ్రతికించానుగదా అని ఎంతో గర్వించా.

బిల్లు చెల్లించి బైటకు వచ్చాం...

చెరోకిళ్లీ వేసుకున్నాం...

ఆతడు నాకు Thanks యిచ్చి వెళ్ళిపోయాడు...

నేను సినిమాహాలువైపు నడచివస్తుంటే...మా పరంధామయ్యగాడు కనపడ్డాడు...వాడికీవిషయం అంతా చెప్పా...

విరగబడినవ్వాడు ...సంగతేమిట్రా...అంటే

"నువ్వూ వాడిటోపీలో పడ్డావ్"... అన్నాడు.

"నువ్వెట్లా ఎరుగున్నావ్" అని నేనంటే...

"నేను ఒకసారి నీకుమల్లేనే ఇప్పించా, తర్వాత తెలుసుకున్నా వాడొక షాహుకారు బిడ్డ అని"

"షాహుకారు బిడ్డయితే యిదేం ఖర్మం"...

"వాళ్ళనాన్న పిసినిగొట్టుపుల్లయ్య. అందుచేత వాడు కాఫీలకోసం...ఈ... ఎత్తు."

"హరి వాడిదుంపతెగా! నన్నే బోల్తా పడేయించాడే."

"నువ్వేమిటి? యింతకంటే పెద్దతల కాయలే ఢక్కామక్కీలు తిన్నాయ్" అని వాడంటే... నేను నిర్ఘాంతపోయాను.

---

ఒక హైస్కూలులోని వుపాధ్యాయుని ఆ వూరు రాజుగారు తమ చికిత్సకోసం వైద్యునిగా నియోగించారు. ఈసంగతి తన కుర్రాళ్ళకి తెలియ జెయ్యాలని ఆ మేష్టారు బ్లాక్‌బోర్డుమీద 'నన్ను జబ్బుగావున్న మనరాజుగారు డాక్టరుగా నియమించు కున్నారు' అని వ్రాశాడు.

ఒక కొంటెకుర్రాడు మేష్టారు అవతలికి వెళ్లి వచ్చేలోగా 'రాజుగారిని భగవంతుడు రక్షించు గాక!' అని వ్రాశాడు.

ఎ. కామేశ్వర్రావు, కాకినాడ.




# టెంపరేచరు

మీ టెంపరేచరు 102 కు ఎక్కువయిన ముందు బాధ పడునది మీ కేశములు. మీకు చిన్నమ్మ వారయినను యిన్‌ఫ్లూయంజా, టైఫాయిడ్ అయినను లేక న్యూమోనియా జాడ్యమయినను మరే జాడ్యమయినను, పెద్దజ్వరమునకు తదుపరి శిరోజములు అమితముగా నూడిపోవును. జ్వరమెంత కొద్దిదైనను జుట్టు రాలుట సత్యము. దానిని నివారించు ప్రయత్నము చేయకపోయినచో అటులనే రాలుచుండును.

అట్టి ఆపదల నాహ్వానింపకుడు. ఇప్పుడే కేశవర్ధినితో మీ తలవెండ్రుకలను రక్షించు కొనుడు. జాడ్యము మీ కురులను ఎంత చిన్నవిగా చేసినను కేశవర్ధిని మీ కేశములను పొడవుగాను సమృద్ధిగాను చేయును.

# కేశవర్ధిని

యిప్పుడెందుకుపయోగించకూడదు?
కేశవర్ధిని అ. 12. కేశవర్ధిని షాంపూ అ. 12.
ప్యాకింగు, పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను దొరకును లేక

## సౌత్ ఇండియా కెమికల్స్

ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.